## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీడి.వి.ఎస్.ఎస్.సోమయాజులు

## ఎ.ఎస్.నెంబర్.1406/2018

**<u>ఉత్తర్వు:-</u>**

ఈ అప్పీలును మొదటిసారి వేసినప్పుడు, దావా మదింపు గురించి న్యాయస్థానము అభ్యంతరము పెట్టినది. అందువలన వ్యాజ్యము ధర్మాసనమునకు పిలువబడినది.

ఈ న్యాయస్థానము, దావా మదింపు విషయములో, గౌరవ న్యాయవాది శ్రీ ఇ.వి.వి.ఎస్.రవికుమారును ఆలకించినది.ఆంధ్రప్రదేశ్ కోర్టు ఫీజు మరియు దావా మదింపు చట్టము,1956 (సంక్షిప్తంగా "చట్టము") విభాగము 49లోని వివరణ (3) పై ఆధారపడుతూ చెల్లించబడిన దావా రుసుము సరియైనదేనని, మొదటిసారిగా అభిప్రాయపడినది.వ్యాజ్యము నమోదు చేయబడినది. కానీ, దీనితోపాటుగా, ఎ.ఎస్.ఎస్.ఆర్.నెం. 2436/2018 ఇతర వ్యాజ్యములు, విచారణను వచ్చియున్నవి.ఈ వ్యాజ్యముల వాదనల సందర్భములో, ఈ కోర్టు జారీ చేసిన తేది. 10-08-2018 నాటికి కొంచెము ముందుగా, ఎ.ఎస్.నెం.908 మరియు 910/2017లలో ఇటువంటి అంశమునే విన్నది. ఈ న్యాయస్థానము యొక్క ద్విసభ్య ధర్మాసనము ఉత్తర్వులు జారీ చేసినట్లుగా, ఈ న్యాయస్థానము దృష్టికి తీసుకరాబడినది. ఆ తరువాత, అటువంటివేయైన వ్యాజ్యములలో హాజరైన గౌరవ న్యాయవాదులలో ఒకరు ద్వారా చెప్పబడిన ఉత్తర్వు కాపీ అందచేయబడినది.శ్రీ ఇ.వి.వి.ఎస్. రవికుమార్, మరియు ఎ.ఎస్.ఎస్.ఆర్.నెం.2436/2018లో హాజరైన గౌరవ న్యాయవాది శ్రీ ఎస్ సుబ్బారెడ్డిలకు కూడా కాపీ అందచేయబడినది. ఇరు న్యాయవాదుల ఆమోదముతో, ఈ వ్యాజ్యము తేది. 10-09-2018 న తిరిగి ఆలకించబడినది.ఆ రోజున, శ్రీ ఎస్.సుబ్బారెడ్డి, శ్రీ ఇ.వి.వి.ఎస్. రవికుమార్, వాదనలనే అనుసరించినారు. మరియు ఈ న్యాయస్థానము సర్వ న్యాయధీశ నిర్ణయము యొక్క తీర్పుపై ఆధారపడినారు. మరియు వ్యాజ్యమును వాదించినారు.

అందువలన, సంబంధిత న్యాయవాదుల సమ్మతితో మరియు, అటువంటిదేయైన, వ్యాజ్యములో,ధర్మాసనము యొక్క ఉత్తర్వు ఉన్నదను వాస్తవము దృష్ట్యా, ఈ వ్యాజ్యము పున:ప్రారంభించబడినది, మరియు మళ్లీ ఆలకించబడినది.

ఈ వ్యాజ్యములోని ముఖ్యాంశములు ఈ క్రింది విధముగా:-

(a) (ఎ) ఈ దావా రూ.7,95,666/-లు సొమ్మును తిరిగి రాబట్టుకొనుటకు వేయబడినది పేర్కొనబడిన సొమ్ము,12% వడ్డితో కలిపి,దావా దాఖలైన తేది నుండి, డిక్రీ తేది వరకు, చెల్లించుట కొరకు డిక్రీ ఇవ్వబడినది,తదుపరి వడ్డీ ఇవ్వబడినది.చెప్పబడిన తీర్పు మరియు డిక్రీలను ప్రశ్నించుచూ ప్రతివాది అప్పీలును దాఖలు చేసెను.

(b) (బి) డిక్రీ తేది వరకు,చట్టములోని నిబంధనలకు అనుగుణంగా, వడ్డీ గణించబడినది మరియు ఈ సొమ్ము రూ.6,85,833.33లుగాఉన్నది.మొత్తము దావా మదింపు రూ.14,81,499.33 గా ఉన్నది.దానిపై కోర్టు ఫీజు కట్టబడినది. దావా యొక్క మదింపు రూ.10లక్షలుకు మించి ఉన్నట్లయితే, ఈ వ్యాజ్యము ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చినది కనుక ఈ అప్పీలు ఉన్నత న్యాయస్థానమునకు వెళ్లవల్సియుండును.అందువలన, చట్టము నందలి, విభాగము 49(3) షరతులకు లోబడి దావా విలువ మదింపు గణింపబడినది రూ. 10లక్షల కన్నా హెచ్చుగా ఉన్నందు వలన

ఈ అప్పీలు ఈ న్యాయస్థానములో నిర్వహింపబడవలెనని, అప్పీలుదారుని గౌరవ న్యాయవాది యొక్క ప్రతివాదన.

ఎ.ఎస్.నెం. 908 మరియు 910/2017లోని ధర్మాసనము యొక్క తీర్పును, న్యాయస్థానము గౌరవన్యాయవాది యొక్క దృష్టికి తీసుకువచ్చినారు. ద్విసభ్య ధర్మాసనము ముందున్న వ్యాజ్యములో కూడా, అప్పీళ్లు దాఖలు చేయబడిన వాటికి ఆధారమైన రెండు క్రింది కోర్టు దావాలుతో ఓ.ఎస్.నెం.116/1981 (ఎ.ఎస్.నెం.908/2017) దాని దావా మదింపు చేయబడిన విలువ రూ.1,53,000/-మరియు ఓ.ఎస్.నెం.307/1979 (ఎ.ఎస్.నెం.910/2017) యొక్క గణించబడిన విలువ రూ.5.01 లక్షలుగా ఉన్నది.

ఈ అంశము పై చట్టమును,పంచ– సభ్య ధర్మాసనము యొక్క,వల్లభనేని లక్ష్మణస్వామి మరియు వల్లూరు బసవయ్య1తీర్పుతో సహపరిగణలోనికి తీసుకొనుచు, దావా మదింపు విలువ నిర్ణయించు అంశము అనే నిర్ణయమునకు వచ్చి, జిల్లా కోర్టులో దాఖలు చేయుటకు, ఓ.ఎస్.నెం. 307/1979 (ఎ.ఎస్.నెం.910/2017) తిరిగి పంపివేయవల్సిందిగా ఆదేశించినారు.రెండు ***దావాలు ఉమ్మడి తీర్పు నుండి వచ్చినవి కనుక, సంబంధించిన వ్యాజ్యమని*** ఎ.ఎస్.నెం.1196/1991ను కూడా జిల్లా న్యాయస్థానములో సమర్పించాలని ఆదేశింపబడినది.అందువలన, దావా వేయు తేది రోజున దావా మదింపు విలువ అతికీలకమైన అంశము అని దిసభ్య ధర్మాసనము తీర్మానించినది. ఎ.పి.సివిల్ న్యాయస్థానము చట్టము, 1972,లోని విభాగము 17, దావాలు ఏ న్యాయస్థానములో చెల్లునో అనునది నిర్ధేశించునపుడు,దావాలోని విషయాంశము యొక్క మదింపు విలువ ఆధారపడి ఉండునని స్పష్టముగా

పేర్కొనినది.దీనినే, ఈ న్యాయస్థానము యొక్క ఏక సభ్య ధర్మాసనము,ఎం.మోహన్ రెడ్డి, మరియు డి.రాజ మల్లు 2 తీర్పులో కూడా సమర్ధించినది, ఇందులో ఎ.పి.సివిల్ న్యాయస్థాన చట్టము, విభాగము49, వివరణ(3) మరియు విభాగము 17లు రెండిటినీ పరిగణించినది.ఈ వ్యాజ్యములో, గౌరవ న్యాయవాదులు ఆధారపడిన రెండు నిబంధనలను పరిగణించిన పిమ్మట, ఏకసభ్య ధర్మాసనము, చట్టములోని విభాగము49 అనునది కోర్టు ఫీజు చెల్లించుట గురించి మాత్రమే వ్యవరించునని తీర్మానించినది.ఈ నిబంధనపై అప్పీలు న్యాయస్థానము యొక్క ఆర్థిక సంబంధమైన అధికార పరిధిని నిర్ణయించుటలో,ఆధారపడరాదు

[1] 2004 (5) ఏఎల్డి 755

[2] 2015 (1) ఏఎల్డి 447

ఈ ప్రయోజనము కొరకు, ఎ.పి.సివిల్ న్యాయస్థానము చట్టములోని విభాగము 17 మాత్రమే వర్తిస్తుందని, ఏక సభ్య ధర్మాసనము తీర్మానించినది.ఆఫీసు అభ్యంతరము సమర్ధించబడినది.

అందువలన ఈ రెండు తీర్పులు అంశమును పరిష్కరించినవి.నిష్పక్షపాతముగా, శ్రీ ఇ.వి.వి.ఎస్.రవి కుమార్, కూడా, త్రిసభ్య ధర్మాసనము యొక్క ప్రకటిత, కల్లా యాదగిరి మరియు కొత్త బాల్ రెడ్డి3తీర్పును ఈ కోర్టులో సమర్పించినారు.ఎ.పి.సివిల్ కోర్టు చట్టము యొక్క అంతకు ***ముందు సవరణ తరువాత, న్యాయస్థానముల యొక్క అధికార పరిధిని*** ఈ కేసు కూడా వ్యవహరించును. ఈ తీర్పులోని 7వ పేరా లో , ఈ విషయము మీద సమగ్రమైన చర్చ జరిగినది.ఈ త్రిసభ్య ధర్మాసనము కూడా, కోర్టు ఫీజు చట్టమునకు, ఎ.పి .సివిల్ కోర్టు చట్టము తరువాతదని, మరియు అది వెడలిపోలేదని, లేక కోర్టు ఫీజు చట్టములోని నిబంధనల వివరణను కూడా, కోరలేదని, స్పష్టముగా తీర్మానించినది. అందువలన, ధర్మాసనము కూడా, విభాగము 17 పై ఆధారపడినదని, మరియు "దావాలోని విషయాంశము యొక్క విలువ లేక మొత్తము, అను పదములు ముఖ్యమైనవని మరియు 8వ పేరాలో ఈ క్రింది విధముగా ముగించినది :

" అటువంటి వ్యాజ్యములలో,కోర్టు ఫీజు కొరకు,మరియు అధికార పరిధి కొరకు విలువ, నిస్సందేహముగా ఒక్కటేగా ఉండి తీరవల్సినదే; కానీ అప్పీలుదారునిచే పేర్కొనబడిన కోర్టు ఫీజు విలువ ప్రాధాన్యముగా ముఖ్యమైనది.ఈ విలువ నుండి, అధికార పరిధి విలువను తప్పక నిర్ధారించబడవలెను.

ఫలితము ఏమనగా,కోర్టు ఫీజు ప్రయోజనము కొరకు కోరబడిన ఉపశమనమునకు అప్పీలుదారుడు గణించిన విలువ అనునది దావా యొక్క అధికార పరిధి విలువను నిర్ధారించును

---

మరియు దీనికి విరుద్దంగా కాదు."

[3] 1999 (1) ఏఎల్టి 222

అందువలన, దావాలో విషయాంశము, మరియు దానిపై చెల్లించబడిన కోర్టు ఫీజు, అధికార పరిధిని నిర్ధారించునని, ధర్మాసనము స్పష్టముగా తీర్మానించినది.అప్పీలుదారుడు పేర్కొనిన దావా యొక్క విలువ, త్రిసభ్య ధర్మాసనము అభిప్రాయములో ప్రధానమైన ప్రాముఖ్యత కల్గియున్నది.

విచారణ సాగుతున్న సందర్భములో, అంశము ముఖ్యమైనది కనుక, ఎ.పి.సివిల్ కోర్టుల చట్టము యొక్క ఇటీవలి సవరణ దృష్ట్యా, ఈ అంశముపై పలువురు న్యాయవాదులు తమ అభిప్రాయములను వ్యక్తం చేసినారు.గౌరవ న్యాయవాది శ్రీ.పి.రాజశేఖర్ కూడా, న్యాయస్థానమునకు సహకరించినారు. పుట్టా కన్నయ్య మరియు వెంకట నరసయ్య5 కేసులోని మద్రాసు హైకోర్టు యొక్క త్రిసభ్య ధర్మసనము యొక్క తీర్పు పై ఆధారపడుతూ ఈ హైకోర్టు, ఇదే విధమైన *వాదనను సమర్ధించుచూ జి.వెంకట అప్పారావు మరియు పి.శివరామ కృష్ణ ప్రసాద్4అను ప్రచురితమైన ఏక సభ్య ధర్మసనము ఇచ్చియున్న తీర్పును సమర్పించియున్నారు.ఒక దావా ఏ న్యాయస్థాన పరిధికి చెందునో నిర్ణయించుటకు రుసుము లేక దావా యొక్క విషయాంశము విలువ అనునది కీలకమైన అంశమని, గౌరవ ఏక సభ్య న్యాయమూర్తి తీర్మానించినారు.*

*ఈ కోర్టుకు సహకరించుచూ, గౌరవ* న్యాయవాది శ్రీ పి.రాజశేఖర్ఈ తీర్పును సమర్పించినారు.మరియు దాఖలు చేయు సమయము నందు దావా విషయాంశము యొక్క విలువ మరియు వాద పత్రములో నిర్ధారించబడిన రుసుము లేక విలువ అప్పీలు ఏ న్యాయస్థానమునకు చెందునో, అనుటను నిర్ధారించునని, మద్రాసు హైకోర్టు యొక్క *త్రిసభ్య-ధర్మాసనము స్పష్టముగా నిర్ణయించియున్నది.తీర్పులోని 5వ పేరా* క్రింది విధంగా పునరుత్పత్తి చేయబడింది: :

[4] 1979 (1) ఏఎల్టి 334

[5] ఏఐఆర్ 1918 మద్రాస్ 998

"దావా యొక్క విషయాంశము యొక్క విలువ, దాని దాఖలు చేయబడిన సమయములోని విలువగా ఉండవలెను, మరియు వాద పత్రములో నిర్ధారించబడిన రుసుములు లేక విషయాంశము విలువ, ఏ కోర్టుకు అట్టి దావా చెందునో నిర్ణయించవల్సియుండును. ఒక అప్పీలు యొక్క సిద్ధాంతము ఏమనగా దావా అప్పీలు కోర్టులో కొనసాగును మరియు అక్కడ పునర్విచారణజరుగును."

ఎ.పి. హైకోర్టు ద్విసభ్య ధర్మాసనము ఎ.ఎస్.నెం.908 మరియు 910/2017లలో కూడా,వల్లభనేని లక్ష్మణస్వామి (పైన చెప్పబడిన 1వ కేసు)లోని త్రిసభ్య ధర్మాసనము యొక్క తీర్పును పరిగణించినది, దావా విలువ ***ఆధారముగా, అప్పీళ్లను జిల్లా*** న్యాయస్థానములో సమర్పించవలెనని ఆదేశించినది.

ఈ న్యాయస్థానము యొక్క, ద్విసభ్య ధర్మాసనము యొక్క, ఎ.ఎస్. నెంబరులు.908 మరియు 910/2017లో మరియు కల్లా యాదగిరి (పైన పేర్కొనిన 3వ) కేసులో, ఈ గౌరవ న్యాయస్థానము యొక్క త్రిసభ్య ధర్మాసనము యొక్క అధికార పూర్వక తీర్పు ***ప్రకటనలు*** దృష్ట్యా, తేది. 10-08-2018న గతములో జారీ చేయబడిన ఉత్తర్వును ఉపసంహరించుకొనవలెనని, ఈ న్యాయస్థానము యొక్క అభిప్రాయము.

అందువలన, ఆఫీసు తీసుకున్న అభ్యంతరములు సరియైనవేనని, ఈ న్యాయస్థానము తీర్మానించినది.అందువలన, తీర్పు మరియు డిక్రీ యొక్క అసలు ప్రతులతోపాటు దావా ఆధారములు మొదలగునవి సంబంధిత న్యాయస్థానములో దాఖలు చేయుటకు, గౌరవ న్యాయవాదికి తిరిగి ఇచ్చి వేయవల్సిందిగా, ఆఫీసు ఆదేశించబడినది.చెల్లించబడియున్న కోర్టు ఫీజు కూడా, తిరుగు రశీదు పొందుచూ, గౌరవ న్యాయవాదికి తిరిగి ఇచ్చి వేయవలెను.

ఏవైనా ఇతర దరఖాస్తులు ఉన్నట్లయితే అవి ముగించబడతాయి.

**డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు న్యాయమూర్తి.**

**తేదీ: 09.11.2018**